# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 18, జనవరి 2025 పేజీలు - 8


# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



***నల్గొండ జిల్లా బ్యూరో***

వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 41 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది పథకం ద్వారా మంజూరు అయిన రూ.13,36,000/- విలువ గల చెక్‌లను శుక్రవారం నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ" ముఖ్యమంత్రి సహాయనిధీ పథకం వలన నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందన్నారు. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన స్వర్ణగిరీషుడి నిత్య కళ్యాణం



భువనగిరి, మేజర్‌న్యూస్ : చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ వేదమంత్రోచ్ఛారణలతో, భక్తుల గోవింద నామస్మరణలతో శ్రీ స్వామివారికి భక్తి గీతాలాపనలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్యశ్రీ స్వామివారికి మిగతా 3లో

# ఎసిబి వలలో డిండి ఆర్.ఐ శ్యామ్ నాయక్



డిండి, మేజర్‌న్యూస్ : డిండి ఆర్.ఐ శ్యామ్ నాయక్ శుక్రవారం కళ్యాణలక్ష్మి చేక్కుల మంజూరికై ఐదు వేల రుపాయలు లంచం, తీసుకుంటు రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబి అదికారులకు దోరికిపోయారు. వివరాల్లోకి వెల్లితే డిండి మండలం పడమటి తండాకు చేందిన పాండు నాయక్ తన కూతురుకు సంబదించిన లళ్యాణలక్ష్మి చేక్కు మంజూరికి ఆర్ఐ శ్యామ్ లంచం ఆడిగాడని దానితో ఇవ్వలేక ఎసిబి అదికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్‌లో నివాసం వుంటున్న ఆర్ఐ ఇంటికి వెల్లి ఐదు లేల రుపాయలు ఇస్తుండగా ఎసిబి అదికారులు పట్టుకున్నారు. రెండు సం॥రాలుగా సంతకం చేయకుండ వేదించడం వల్ల ఇలా చేయవలసి వచ్చిందని బాదితుడు వివరించాడు. అనంతరం ఎసిబి అదికారులు శ్యామ్‌నాయక్ ఇంటిని సోదాలుచేసి అతన్ని డిండి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. గతంలో శ్యామ్‌నాయక్ పి.ఎ.పల్లి మండలంలో ఆర్.ఐ పనిచేస్తు సస్పెండ్ అయినట్లు సామాచారం. డియస్‌పి జగదీష్‌చందర్ వివరాలు ఇస్తు జనవరి తేది 9న పిర్యాదు చేయగా విచారణచేసి నేడు అనగా తేది, 17- 1- 2025న శుక్రవారం ఉదయం 8-15 గం॥లకు ఐదు వేలు తీసుకుంటు పట్టుబడినట్లు, కెమికల్ పరిక్షల్లో తేలిందని, అదుపులోనికి తీసుకుని హైద్రాబాద్ నాంపల్లి స్పేషల్ కోర్టులో హాజరుపర్చునున్నట్లు , కేసు పరిశోదనలో వుందని తెలిపారు. నల్లగొండ ఎసిబి డి.యస్.పి జగదీష్ చందర్ ,యస్.ఐ లు బి. వెంకట్ రావు, బి. రామారావు , రంగారెడ్డి ఇన్స్పెక్టర్ కె.సేజాత, వారి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు

# అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే

### యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధి యాదిగిరిపల్లిలో

### రైతు భరోసా సర్వే పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి, తుర్కపల్లి మండలంలోని వెలుపులపల్లి, బొమ్మలరామారం మండలంలోని ప్యారారం గ్రామం, బీబీనగర్ మండలం, గ్రామ పంచాయతీ, భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆయా సర్వే నంబర్లులలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి అధికారులను మిగతా 3లో

### మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లా తీర్చిదిద్దేందుకు

# అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



***నల్గొండ జిల్లా బ్యూరో***

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అమ్మేవారిని, వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దేందుకు గాను మిషన్ పరివర్తన కింద ఇదివరకే అవగాహన కార్యక్రమాలను, చర్యలను తీసుకుంటున్నప్పటికీ మరోసారి అన్ని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఎవరైనా విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. రైతులు ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్లయితే గుర్తించి అలా గంజాయి పండించిన వారికి రైతు భరోసా వంటివి నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిఘా పెంచాలని, పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని ఎక్కడికక్కడే గంజాయిని అరికట్టాలని ఆమె సూచించారు. ఈ నెల 21 న మరోసారి అన్ని శాఖల అధికారులతో ప్రత్యేకించి జిల్లా విద్యాశాఖ అధికారి, ఆర్సివోలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి పూర్తి కార్యాచరణతో హాజరుకావాలని ఆమె ఆదేశించారు. చిట్యాలలో న్యూ హోప్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్ డీ అడిక్షన్ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అలాంటి కేంద్రాన్ని నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణిని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా మిషన్ పరివర్తన పేరు మీద ఇప్పటివరకు అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వంటివి విక్రయించే వారిపై ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, కేసులు నమోదు చేస్తున్నామని, దాడులు నిర్వహించడంతోపాటు, అవగాహన కార్యక్రమాలను సైతం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నార్కోటిక్స్ కేంద్రం హైదరాబాద్ డిఎస్పి బిక్షపతిరావు, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, పోలీస్ అధికారులు, ఇతర అధికారులు హాజరయ్యారు.

సూర్య



# సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కీసర సంతోష్ రెడ్డి



మోతె, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని హుస్సేనబాధ్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి మంజూరు చేసిన ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 5 లక్షలు మంజూరు చేసిన సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిమ్మల్ని సంతోషంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఊర్లకు సాగనంపినం

## గుట్ట సీఐ ట్రాఫిక్ పోలీస్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగకు మీరు ఊర్లకు వెళుతుంటే మీ క్షేమమే మాకు క్షేమంగా భావించి, పండగకు ఇంటి వద్ద ఉండకుండా మిమ్మల్ని సంతోషంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఊర్లకు సాగనంపినం. హమ్మయ్య ఎటువంటి ప్రమాదాలు జరగలేదని ఊపిరి పీల్చుకుని మరల మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం. పొగ మంచు ఎక్కువగా ఉంటుంది కావున, ఉదయం సూర్యుడు కనిపించిన తర్వాతనే రోడ్డు క్లియర్‌గా ఉన్నప్పుడే మీ ప్రయాణాన్ని మొదలు పెట్టండి. కారులో ప్రయాణించేవాళ్లు తప్పకుండా ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించండి. బైక్ మీద వచ్చేవాళ్లు హెల్మెట్ ధరించండి. అతివేగం మీ కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తుంది కావున నెమ్మదిగా మీ చుట్టుపక్కల ప్రకృతిని ఆస్వాదిస్తూ ముందుకు నిదానంగా సాగండి. మధ్య మధ్యలో టీ, కాఫీ తాగుతూ కారు లో డ్రైవ్ చేసేటప్పుడు అందరూ నిద్రపోకుండా డ్రైవర్‌తో మాట్లాడుతూ సరదాగా మీ ప్రయాణాన్ని సాగానివ్వండి. మాకు పండగలు లేవు అనే బాధ లేదు కానీ మీరు క్షేమంగా మీ ఇళ్లకు చేరడం అనేది మా యొక్క ఆనందం. హ్యాపీ జర్నీ.

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు సిద్దు ఎంపిక




మోత్కూర్, మేజర్‌న్యూస్ : నల్లగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో బి.సిద్దు చక్కటి క్రీడా ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ మోత్కూర్ మానస శుక్రవారం తెలిపారు. ఈ నెల 15 నుండి 20 వరకు ఒరిస్సా రాష్టం పూరిలో జరగనున్న జాతీయ స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్టం తరుపున పాల్గొననున్నట్లు తెలిపారు. ఇతని ఎంపిక పట్ల రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.మహేష్, కె.కృష్ణ కుమార్, నవీన్ తదితరులు అభినందించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 19 ఆదివారం మునుగోడు పట్టణ కేంద్రంలోని చండూరు రోడ్డులో గల కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు ఫీనిక్స్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచితకంటి వైద్య శిబిరంలో మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాల ప్రజలు పాల్గొని ఉచిత కంటి వైద్య సదుపాయం పొందాలని పిలుపునిచ్చారు. మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాలలోని అన్ని గ్రామాల నుండి కంటి వైద్య శిబిరానికి వచ్చే వారికి ప్రయాణ సౌకర్యార్థం ఉచిత బస్సు సదుపాయం కల్పించడం జరిగింది అన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపెల్లి సైదులు, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మునుగోడు మండల కాంగ్రెస్ నాయకులు చెరుపల్లి వెంకన్న, మాదగోని రాజేష్ గౌడ్, నడింపల్లి యాదగిరి, నాగరాజు, మునుగోటి సాయి కుమార్ పాల్గొన్నారు.

# నెల్లికంటి పార్వతమ్మకు నివాళులర్పించిన పిల్లి రామరాజు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలగలగూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి నెల్లికంటి పార్వతమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురిగి చలపతి, తిరుపాటి వెంకటేశ్వర్లు, బిజెపి మండల నాయకులు దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్, యాదవ్ మండల ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పేరుమాల్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు పర్వత రెడ్డి మృతి బాధాకరం

## – కంకణాల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన కల్లు. పర్వత రెడ్డి ఇటీవల ఆకాల మృతి చెందాడు. శుక్రవారం కల్లు పర్వత రెడ్డి దశదిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాంపల్లి మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

## కట్టెకోలు డిపెందర్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకొని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం, అభ్యున్నతికి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అభినవ పూలే తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. తన దాతృత్వంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది పేద విద్యార్థుల విద్య కోసం, పేదల వైద్యం కోసం, ఇతరత్రా కార్యక్రమాలకు అన్నా అంటే నేనున్నానంటూ స్పందించి ఆర్థిక సహాయం అందించి ఎంతో మందిని దయార్ద్ర హృదయంతో ఆదుకున్న గొప్ప మహానుభావుడన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఆర్థికంగా మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నానన్నారు. మల్లన్నకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గండిచెర్వు చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, పట్టణ కార్యదర్శి యలిజాల రమేష్, శ్రీరంగం, గడగొజు విజయ్ చారి, నేదునూరి సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్‌లు దొంగలించే దొంగ అరెస్ట్



కోదాడ, మేజర్‌న్యూస్ : ఇళ్లలోనుండి గ్యాస్ సిలిండర్లను దొంగలించే దొంగను పట్టణ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం పట్టణ సిఐ రాము పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గురువారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మనస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తన పేరు మామిళ్ళపల్లి శ్రీను అని, తాను గ్యాస్ సిలిండర్లను దొంగతనం చేస్తుంటానని తెలపడంతో పూర్తిస్థాయిలో విచారించగా 39 సిలిండర్లను అపహరించినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. అందులో 23 సిలిండర్లను అమ్మినట్లు తెలిపారన్నారు. మిగిలిన సిలిండర్లను స్వాధీనం చేసుకొని నిందితుడుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్న సిఐ, ఎస్ఐలను డిఎస్పి శ్రీధర్ రెడ్డి అభినందించారు.

# ఎమ్మెల్సీ మల్లన్న జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : మూటకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న పుట్టిన రోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ మల్లన్న జన్మదిన వేడుకలను మరల మరల జరుపుకోవాలని, అందుకు భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు.



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్నని శుక్రవారం హైదారాబాద్‌లో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మ దిన కార్యక్రమంలో కౌన్సిల్లర్ ఈరపాక నర్సిహ్మా, కాల్య నాగ రాజు ఓబీసీ పట్టణ అధ్యక్షులు, కాల్య స్వాతి పట్టణ మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, బింగి నరేష్ యువజన కాంగ్రేస్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియ చేసారు.

# ఆర్థిక సహాయం చేసిన దిర్శనపల్లి గ్రామస్తులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన గంట అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితులను గమనించిన గ్రామస్తులంతా కలిసి 19500 రూపాయలను మృతుడు అవిలయ్య కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సహాయంగా అందజేసి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఈ విధంగా గ్రామంలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న వారిని ప్రజలు కొనియాడారు. ఇలాంటి నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడానికి యువకులు ఎల్లప్పుడూ ముందుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లెడ జలంధర్ రెడ్డి, గంట గంగ ప్రసాద్, బాదావత్ రంజిత్, పాండవుల లింగయ్య, బానోతు రమేష్, అశోక్, అయోధ్య, మహేష్, రామకృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**– వడ్డెబోయిన వెంకటేష్**



భువనగిరి, మేజర్‌న్యూస్ : రజకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోటకొండూరు మండల కేంద్రంలో సంఘమా ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని, అదేవిధంగా జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్నాము ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, విద్యుత్ అధికారుల యొక్క వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్డమాను బాలరాజు వృత్తిదారులు, వడ్డేబోయిన జహంగీర్, వడ్డేబోయిన శ్రీరాములు, మరికుక్కల మహేష్, జంగావెల్లి రాజశేఖర్, వడ్డేబోయిన నాగరాజ్, జంగవెల్లి నరేష్, వడ్డెబోయిన యాదయ్య, జంగవెల్లి సురేష్, నాగరాజు, వడ్డేబోయిన శ్రీను, జంగవెల్లి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన స్వర్ణగిరీషుడి నిత్య కళ్యాణం

(మొదటిపేజీ తరువాయి)

తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది.

# అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే

(మొదటిపేజీ తరువాయి)

వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి రైతు దగ్గర నుండి వివరాలు సేకరించారు. కలెక్టర్ రైతు తో మాట్లడుతూ ఎంత వ్యవసాయ భూమి ఉందని, దానిలో ఎంత మేరకు ఇల్లు, ప్లాట్లు చేయడం జరిగిందని ఆరా తీశారు. ఇందులో వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరివేత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకూ అనుగుణంగా రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూభారతి (ధరణి ) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ భూములకే రైతు భరోసా చెల్లిస్తుందని, లేఅవుట్లు చేసిన భూములు, రాళ్లు, రప్పలు, నాలా కన్వర్షన్, చేసిన భూములు, సాగుకు అనువుగా లేని భూములను నిశితం గుర్తించి రైతు భరోసా తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ప్రకారం పలు లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి సభ్యులతో మాట్లాడారు ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు వుంటారని, ఏమి వృత్తి చేస్తారు, ఇల్లు ఎవరి పేరు మీద ఉందని, ఏమి అయినా పొలం వుందా అని వివరాలు సేకరించారు. రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల తహసీల్దార్ దేశ్య, వ్యవసాయ అధికారి సుధా రాణి, తుర్కపల్లి ఎంపీడీవో ఝాన్సీ భాయ్, శ్రీ ఉమా, బొమ్మలరామారం తహసీల్దార్ శ్రీనివాస్, బీబీనగర్ తహసీల్దార్, భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి మెమో పోయింది



Board of Secondary Education
ANDHRA PRADESH, INDIA
SECONDARY SCHOOL CERTIFICATE
CERTIFIED THAT NARAYANA PRAVEEN REDDY
DATE OF BIRTH
THE CANDIDATE SECURED THE FOLLOWING GRADES AND GRADE POINTS
GRADE POINTS TOTAL
A MOLE ON THE NECK
SECRETARY
BOARD OF SECONDARY EDUCATION

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః పదవ తరగతి మెమో పోయిన ఘటన మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట నుండి నాగులపహాడ్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో సింగారెడ్డిపాలెం నుండి నాగులపహాడ్ మధ్య మార్గంలో బైక్ ట్యాంక్ కవర్ నుండి జారి ఎక్కడో పడిపోయిందని వాపోయారు. మార్గమధ్యంలో ఎవరికైనా దొరికితే తమకి అందజేయాలని, అందజేసిన వారికి తగిన పారితోషకం అందిస్తామని తెలిపారు. ఎవరైనా మెమో దొరికితే తమ ఫోన్ నంబర్ 8008742083 సంప్రదించాలని కోరారు.

# ఎస్ఐగా పదోన్నతి పొందిన సైదులుకు సన్మానం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని పోలీస్టేషన్‌లో ఏడాది కాలంగా ఏఎస్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.సైదులుకు ఎస్ఐగా పదోన్నతి రావడం పట్ల శుక్రవారం పట్టణ ఎస్ఐ రవీందర్‌నాయక్, సిబ్బందితో కలసి పోలీస్టేషన్‌లో సైదులును శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందచేశారు. సైదులుకు ఎస్ఐగా పదోన్నతి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

**- క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం**

**- సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్**




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని యరగండ్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి కింద శ్రీరామ్ టీమ్ కు రూ. 25,000, సాయిశ్వర్ టీమ్‌కు రూ. 15,000, అభి టీమ్ కు రూ. 10,000 నగదు తో పాటు ట్రోఫీలను మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్‌తో కలిసి ఆయన అందజేశారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న మిగతా టీమ్‌లకు ప్రోత్సాహక బహుమతులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్స హించేందుకు సిద్ధంగా ఉన్నానని గ్రామంలోని యువతీ యువ కులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బం దులు ఎదురైనా యువతకు కావలసిన మెటీరియల్‌ను అంది స్తానని హామీ ఇచ్చారు. రాజకీయంగా, ఉద్యోగాలపరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువతలో స్ఫూర్తిని నింపేందుకు గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యో గాలు సాధించిన యువతి యువకులను శాలువాతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. సంతోష్ యాదవ్ తండ్రికి రోడ్డు ప్రమా దం జరిగినప్పటికీ యువతను నిరుత్సాహపరచకుండా టోర్నమెంటును విజయవంతంగా నిర్వహించినందుకు గాను గ్రామ పెద్దలు సంతోష్ యాదవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు యాదయ్య గౌడ్, రమణ, నాయకులు, ఆర్గనైజర్‌లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లు పారదర్శకంగా సర్వే నిర్వహించాలి



**– జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్**

హుజూర్‌నగర్,మేజర్‌న్యూస్‌: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లు బాధ్యతగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలంలోని పెదవీడు,చౌటపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి జరుగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ నందలాల్‌పవార్ ఆకస్మీకంగా పరిశీలించారు. దీనిలో భాగంగా పెదవీడు, చౌటపల్లి గ్రామాల్లో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. పెదవీడలోని 252,253,540 సర్వే నెంబర్‌లలో ఉన్న మైనింగ్ లీజ్ ఏరియా, విశ్వంభర సిమెంట్ భూములను ఆయన పరిశీలించారు. 252,253లో ఉన్న రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను, వ్యవసాయం చేయని భూములను పరిశీలించారు. చౌటపల్లిలో 875 సర్వేనెంబర్‌లో లావుణి పట్టా భూములను కలెక్టర్ పరిశీలించారు. సర్వేనెంబర్ 540లో వ్యవసాయ,వ్యవసాయేతర భూములను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నందలాల్‌పవార్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడి వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. 252,253,540 సర్వేనెంబర్‌లలో కొంత సాగు చేయని భూమిని గుర్తించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సాగు చేయని భూములు కూడా రైతుబంధు పొందినట్లు క్షేత్రస్థాయిలో పరిశీలించడమైదని, సర్వే పూర్తి అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ మంగ,డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ వంశీ, ఏడిఏ రవికుమార్,ఏఈవో రమ్య, మండల సర్వేయర్ సమీర్,అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ఈనెల 19వ తేదీన మనుకోటలో జరగబోయే తెలంగాణ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధి సోమారం శంకర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో విలేక రుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలను ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను విస్మరించకుండా తెలం గాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతీ ఒక్కరిని గుర్తించాలన్నారు. మనుకోటలో జరిగే ఉద్యమ కారుల సభకు ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రభాను నాయక్,బాదిని రాము గౌడ్,ఎండి మున్నా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆది మహావిష్ణువు స్వామివారిని దర్శించుకున్న ట్రాఫిక్ ఎస్ఐలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండల పరిధిలోని దేవలమ్మ నాగారం గ్రామం నందుగల శ్రీ ఆది మహావిష్ణువు స్వామి వారిని యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ, భువనగిరి ట్రాఫిక్ ఎస్ఐ వెంకట్ గౌడ్‌లు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్, కోశాధికారి కొయ్యగూర బాబు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఏకైక విష్ణు దేవాలయం దర్శించుకోవడం వారి పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న చింతపల్లి మాజీ సర్పంచ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి గురువారం తన కారులో హైదరాబాద్ వెళ్లుచుండగా వింజమూరు ఎక్స్ రోడ్ వద్ద ఒక చిన్న హ్యాండ్ బ్యాగ్ రోడ్ పై పడి ఉండడం డ్రైవర్ ఎండీ చోటు గమనించి కారుని ఆపి బ్యాగ్‌ని తీసి చూడగా అందులో 23000/- నగదు, సుమారు 5 గ్రాముల బంగారు వస్తువు, సెల్ ఫోన్ వీటితో పాటు ఆధార్ కార్డు ఉండడంతో, దాని ఆధారంగా ఈ వస్తువులు రామావత్ రోజాకి చెందినవిగా గుర్తించారు. డిండి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్ రావుకి తెలియపరచగా అట్టి వస్తువులను బాధితురాలు రోజాకి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్ బీమవోని యాదయ్య చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరిని పలువురు అభినందించారు.

# ఎమ్మెల్సీ మల్లన్న జన్మదిన వేడుకలు

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, మాజీ సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, నాయకులు సుంకరి సెట్టయ్య, కోడూరి కొమరయ్య, బాలు యాదవ్, పలుగుల శ్రీనివాస్, సోన్నాయిల రఘు, ఎరుకల వెంకటేష్ గౌడ్, గడ్డమీది నిఖిల్, మోహన్ బాబు నాయక్, బాబు నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను పకడ్బందీగా సేకరించాలి

## తహసిల్దార్ ఏం.నరేందర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను పకడ్బందీగా సేకరించాలి అని మునుగోడు తహసిల్దార్ ఏం.నరేందర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో రైతు భరోసా పథకం అమలులో భాగంగా రెవెన్యూ సిబ్బంది చేస్తున్న సాగుకు యోగ్యం కానీ భూముల సర్వేను ఆయన పరిశీలించారు.రైతు భరోసాకి సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ, వ్యవసాయ విస్తరణాధికారి ఎం.నరసింహ, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

**మునుగోడు :** సాగుకు యోగ్యం కానీ భూముల సర్వేకు గ్రామాల ప్రజలు



సహకరించాలి అని కాంగ్రెస్ పార్టీ మునుగోడు అధ్యక్షుడు భీమన పల్లి సైదులు కోరారు. రైతు భరోసా అమల్లో భాగంగా శుక్రవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో రెవెన్యూ సిబ్బంది చేస్తున్న భూముల సర్వేను ఆయన పరిశీలించారు. సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ పారిజాత, అగ్రికల్చర్ ఏఈఓ అనిల్ కుమార్, కిష్టాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల పరమేష్, మాలుగు శ్రీను, వేణు, గోపాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బరోసా పథకం అమలులో రైతులు అధికారులతో సహకరించాలి

## తహసీల్దార్ అంబటి అంజనేయులు

డిండి, మేజర్‌న్యూస్ ; తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం అర్హులందరికి చేరాలంటే రైతులు అదికారులతో సహకరించాలని డిండి తహసీల్దార్ అంబటి అంజనేయులు అన్నారు. శుక్రవారం ఆయన మండల పరదిలోని దాసరి నమిలిపూర్ గ్రామంలో వ్యవసాయాధికారులతో కలిసి పీల్డ్ వెరిపికేషన్ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు, అదికారులు ప్రతి గ్రాంమలో సమగ్ర విచారణ చేయాలని, అర్హులైన ప్రతి రైతుకు బరోసా పథకం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# మైనార్టీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం




హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలోని 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహానా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యూకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీ పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల కోసం 2025-2026 విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియ ఈ నెల 18న ప్రారంభమ వుతుందని తెలిపారు.ఫిబ్రవరి 28న చివరితేదీ అని ఆమె పేర్కొన్నారు.అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తులను ఠీఠీఠీ.ఝుట్ఛజీట్ఛజ్చూఛ్జు. ఛిజజ.జౌ౮.జీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు సెల్‌నెంబర్ 7995057973ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# రాజకీయాలకు అతీతతంగా లయన్స్‌క్లబ్ విశిష్ట సేవలు




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః రాజకీయాలకు అతీతంగా పేద ప్రజల కోసం లయన్స్‌క్లబ్ విశిష్ట సేవలందిస్తుందని లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ కె.వి ప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లయన్స్‌క్లబ్ వంద సంవత్సరాలుగా ప్రపంచంలోని అన్ని దేశాలలో విశిష్ట సేవలందిస్తుందన్నారు. సేవాభావంతో తమ సమయాన్ని, ధనాన్ని వెచ్చించి పేదలకు సేవ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులందరూ అభినందనీయులన్నారు. నేరుడచర్ల లయన్స్‌క్లబ్ సేవలలో ముందు ఉందన్నారు. ప్రజలందరికి కంటి చూపు అందించే లక్ష్యంతో లయన్స్‌క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా సేవలందిస్తుందన్నారు.అందులో భాగంగానే మిర్యాలగూడ,సూర్యాపేట పట్టణాల్లో సొంత భవనాలతో వేలాదిమందికి క ంటి వైద్య సేవలందిస్తుందని, అర్హతలను బట్టి ఉచిత ఆపరేషన్లు చేస్తున్నారని,పేదలందరూ వాటిని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర్ర రామస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసూఫ్,పూర్వ అధ్యక్షులు కొణతం సీతారాంరె డ్డి,కొణతం శ్రీరామ్‌రెడ్డి, సుంకర క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, సభ్యులు రాచకొండ శ్రీనివాస్, వల్లంశెట్ల రమేష్‌బాబు, సైదానాయక్, విశ్వనాథం, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, కర్రి సూర్యనారాయణ రెడ్డి, యడవెల్లి సత్యనారాయణరెడ్డి,ఉప్పల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# ఆకర్షణగా నిలిచిన వాహనదారుడి రక్షణ కవచం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ఎండ ,వాన,ధుమ్ముధూళి నుండి కాపాడుకునేందుకు ఓ వాహనదారుడు తన ద్విచక్ర వాహనానికి సొంతంగా తయారు చేస్తుకున్న రక్షణ కవచం పలువురిని ఆకర్షిస్తూ శుక్రవారం సూర్య కెమెరాకు చిక్కింది.

# ధ్వంసమైన రహదారులను నూతనంగా నిర్మించాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలో ధ్వంసమైన రహదారులను నూతనంగా నిర్మించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఈ విషయంపై సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని బాబు హాస్పటల్‌కు వెళ్లే దారిలో సత్యవతి హోటల్ నుండి లక్కవరం బైపాస్‌రోడ్డు వరకు రహదారి అధ్వాన్నంగా తయారైందన్నారు. ఈ రహదారి గుండా మఠంపల్లి, హుజూర్‌నగర్ మండలాలకు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. రహదారి బాగోలేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదే విధంగా పట్టణంలో గ్రంథాలయం నుండి స్మశానవాటికకు వెళ్లే రహదారి,కోదాడ మెయిన్ రోడ్డు నుండి ఏవీఎం అపార్టుమెంట్‌కు వెళ్లే రహదారి, ఎన్నెస్పీ క్యాంపు స్కూల్ నుండి సాయిబాబా దేవాలయానికి వెళ్లే రహదారి కూడా అధ్వాన్నంగా మారిందన్నారు. పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక ఏజెండాగా తీసుకుని రహదారుల నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.స్పందించిన కమిషనర్ రహదారుల నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుగ్గి బ్రహ్మం,ఇందిరాల త్రివేణి,రేపాకుల మురళీ, తురక వీరయ్య,పాశం వెంకటనారాయణ,శీలం వెంకన్న, దుగ్గి వేణు పాల్గొన్నారు.


ఫోటోరైటప్ ః నివాళులర్పిస్తున్న దృశ్యం (17ఎస్ఆర్‌పిటి02)

# కొండయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఒంటెద్దు నర్సింహారెడ్డి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండలంలోని అనంతారం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కట్ల నాగార్జున తండ్రి కొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం హుజూర్‌నగర్ నియోజక వర్గ ఇంచార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి కొండయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిట్టు నాగేశ్వర్‌రావు, ఒంటెద్దు రాఘవరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మామిడి అంజయ్య, దంతాల వెంకటేశ్వర్లు, దండెంపల్లి సత్యనారాయణ, షేక్ మస్తాన్, పొంతటి మల్లారెడ్డి, చిట్టెపు నారాయణ రెడ్డి, తుమ్మకొమ్మ విజయ్, జనార్ధన్ రెడ్డి, శ్రీకాంత్, గోవర్ధన్, వెంకటేష్ ఉన్నారు.

# వాసవిక్లబ్ అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్‌గా కందిబండ శ్రీనివాసరావు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వాసవిక్లబ్ అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్‌గా పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల నాయకుడు కందిబండ శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఆయన గతంలో వాసవిక్లబ్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మన్‌గా,జిల్లా చైర్మన్‌గా పనిచేశారు. ఆయన గతంలో చేసిన సేవలను గుర్తించి వాసవిక్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి వాసవిక్లబ్ అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీక్లబ్‌కు, వాసవీమాతాకు విశిష్ఠ సేవలందిస్తానని పేర్కొన్నారు. కందిబండ శ్రీనివాసరావు నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం,వాసవీ,వనితాక్లబ్‌ల సభ్యులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అదికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



తిరుమలగిరి మేజర్ న్యూస్:- తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియెజకవర్గంలోని 9 మండలాలు తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, అర్వపల్లి, మద్దిరాల, మోత్కూర్, అడ్డగూడూర్,శాలిగౌరారం,నూతనకల్ మండలాలకు సంబందించిన తహశీల్దార్‌లు మరియు సూర్యాపేట ఆర్డీవో మాధవరావుతో కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 26న ప్రభుత్వం ప్రవేశపెట్టె రేషన్ కార్డుల పంపిణి,ఇందిరమ్మ ఇండ్లు,రైతుభరోసా,పథకాలపై అదికారులతో చర్చించారు. నియెజకవర్గంలో ప్రజలకు,రైతులకు పథకాలను అందజేయడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని , ఏదైన సమస్య ఉంటె ఎప్పటికప్పుడు తనతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో 9మండలాల తహశీల్దార్లు, అధికరులు పాల్గొన్నారు.

# సుధా బ్యాంక్ రజతోత్సవ వేడుకలు ప్రారంభం



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః సూర్యాపేటలో సుధా బ్యాంక్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం సుధా బ్యాంక్‌లో రజతోత్సవ వేడుకలను శుక్రవారం సుధా బ్యాంక్‌లో రజతోత్సవ వేడుకలను బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్‌లు ప్రారంభించారు. బ్యాంక్‌లోని మిని ఆడిటోరియంలో జరిగిన వేడుకల కార్యక్రమంలో చైర్మన్ మీలా మహదేవ్ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. సూర్యాపేట సర్వీస్ బ్రాంచ్‌లో కొత్తగా నిర్మించిన స్ట్రాంగ్ రూమ్ లాకర్లను ప్రారంభించి మొదటి లాకర్‌ను భాగ్యశ్రీ వెంకన్నకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజతోత్సవ వేడుకలు సందర్భంగా 3 రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా ఈనెల 18న పుష్య బహుళ పంచమి సందర్భంగా 22వ త్యాగరాజు ఆరాధన ఉత్సవాలు సూర్యాపేటలోని త్రివేణి గార్డెన్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్ఆర్ఐ ఆప్త ఫౌండర్ చిమట శ్రీనివాస్ పాల్గొంటారని వివరించారు. అందులో భాగంగా రజతోత్సవ, త్యాగరాజ ఆరాధన ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్లు బోనగిరి భాస్కర్, కక్కిరేణి చంద్రశేఖర్, శంకర్‌లాల్, ఏపూరి శ్రవణ్‌కుమార్, బానావత్ సుజాత, డాక్టర్ మీలా సందీప్, పెద్దిరెడ్డి రాజా, తోట శ్యామ్, గుడిపూడి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన స్టాఫ్‌నర్సుగా సునిత

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు మగ్ధూంనగర్ ఉన్న బస్తీ దవాఖానాకు నర్సింగ్ ఆఫీసర్ లేక రోగులు ఇబ్బందులు పడుతుండటంతో ఇట్టి విషయాన్ని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకవె ళ్లడంతో మంత్రి ఆదేశాల మేరకు బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్ బస్తీ దవాఖానాకు గుండు సునితను స్టాఫ్‌నర్సుగా నియమిస్తూ నియామక పత్రాన్ని 12వవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిదండ వీరారెడ్డితో కలసి శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ స్టాఫ్ నర్సు ఏర్పాటుతో మగ్ధూం నగర్,ఎర్రగట్టు ప్రాంతాల ప్రజలకు వైద్యం అందు బాటులోకి వచ్చిందన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు బస్తీ దవాఖానా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్తీ దవాఖానాలో స్టాఫ్ నర్సు నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్,మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ సైదా,అటెండర్ సురేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఎన్నెస్పీ క్యాంపు) నందు నిర్వహించడం జరిగింది. సమావేశంలో తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా మన్నెం సీతారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామ్మోహనచారి, కోశాధికారిగా డి.రవి, ఉపాధ్యక్షులుగా సునిత,హుస్సేన్, వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా సరళ,కార్తీక్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా క్రాంతికుమార్,నరేష్,సైదిరెడ్డి లు నియమితు లైనట్లు ఎన్నికల అధికారి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బి.సురేందర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా క్రీడల అధికారి కుంభం నర్సిరెడ్డి, మాజీ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ తాటికొండ కృష్ణారెడ్డి,సూర్యాపేటజిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలునాయక్,రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.
ఫోటోరైటప్ ః సానుభూతి తెలుపుతున్న దృశ్యం (17ఎస్ఆర్‌పిటి05)

# గొప్ప దైవజనులైన పాస్టర్ దరావత్ సక్రం నాయక్ కోల్పోవడం విచారకరం

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః గొప్ప దైవజనులైన పాస్టర్ ధరావత్ సక్రం నాయక్ ను కోల్పోవడం విచారకరమని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా. దుర్గం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాండ్య నాయక్ తండ సక్రం నాయక్ స్వగృహం నందు ఆదరణ కూడిక నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సతీమణి ధరవత్ అనసూర్య, కుమారులు షాలేం, సాత్వీక్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిబిబియం సంస్థ వ్యవస్థాపకులు రెవ.డా. కె. శ్రీనివాస్ సుజాత నాయక్, చార్లెట్ హోం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు, చివ్వెంల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. గుగులోతు బాలాజీనాయక్, రీచ్ ఇండియా వ్యవస్థాపకులు ధరావత్ లాకు రేణుక నాయక్, పెన్‌పహాడ్ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ డా. డి. జాన్‌ప్రకాష్, బానోత్ సుధాకర్ నాయక్, రెవ డా. పంది మార్క్, రెవ తీగల జాన్సన్, పాస్టర్ ఆదిమల్ల సందీప్, పాస్టర్ వరికుప్పల ముత్తయ్య, పాస్టర్ బి మోతిలాల్ నాయక్, పాస్టర్ లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంపై అవగాహన సదస్సు నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై సాయిరాం

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః అతివేగం అనర్ధమని దాని ద్వారా ఎవరైన అకస్మాత్తుగా ఎదురుగా వస్తే బండిని అదుపు చేయలేక ప్రమాదాలకు కారణమవుతుందని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయిరాం అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద రోడ్డుభద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులకు అతివేగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి వాహనాలు నడుపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసు శాఖ అనేక చర్యలు చేపడుతున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని గుర్తు చేశారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానా తప్పదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులతోపాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల హక్కుల రక్షణ, మానసిక వికలాంగుల కొరకు కృషి చేయాలి

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ ః బాలల హకుక్ల పరిరక్షణ కొరకు న్యాయవాదులు, పారాలీగల్ వాలెంటీర్లు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాల బాలికలు మనోవైకల్యం ఉన్న బాలలకు కూడా హక్కులు ఉంటాయన్నారు. మానసిక వికలాంగుల రక్షణకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వెంటనే జిల్లా న్యాయ సేవా సంస్థను ఆశ్రయించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పి శ్రీవాణి మాట్లాడుతూ ప్రజలలో న్యాయ పరిజ్ఞానాన్ని పెంపొందించడం కొరకు జిల్లాలోని అనేక ప్రాంతాలలో న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. బాల బాలికల హక్కుల పరిరక్షణ కొరకు తమ సంస్థ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్స్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్స్ సత్యనారాయణ పిళ్ళై, డిప్యూటి లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బి రవికుమార్, సిడబ్ల్యుసి చైర్మన్ రమణరావు, జెజెబి మెంబర్ జి మోహన్‌రావు, సైక్రియాటిస్ట్ డాక్టర్ ఎన్ స్రవంతి, అరోరా లా కాలేజ్ ప్రిన్సిపల్ ఎన్ యాదగిరి, నల్లగొండ టూ టౌన్ ఎస్సై ఆంజనేయులు తదితరులు వివిధ చట్టాల ద్వారా మైనర్ బాలబాలికలకు, మానసిక వికలాంగుల కొరకు రూపొందించిన కమిటి మెంబర్లకు అనేక హక్కులను వివరిస్తూ పారాలీగల్ వాలెంటీర్లు, పానెల్ న్యాయవాదులకు ఆయా చట్టాలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జ్యూడీషియల్ ఆఫీసర్ నరసింహాచారి, ప్యానల్ న్యాయవాదులు, లీగల్ ఏఇడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్స్, పారా లీగల్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

సూర్యాపేట (టౌన్), మేజర్‌న్యూస్ ః జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో టిఎస్‌జెఎ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతిదీక్ష కార్యక్రమానికి పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్కా జర్నలిస్ట్ భవన్ ఏర్పాటు ప్రక్రియ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించిన సంగతి పాలకులు మరిచిపోవద్దన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను విస్మరించి పాలకులు మాత్రం లబ్ధిపొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు, కొత్త వారికి అక్రిడేషన్‌లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులందిరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని తెలిపారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేకపోతే యూనియన్‌లకు అతీతంగా జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేపడుతామని హెచ్చరించారు. శాంతి దీక్షకు మద్ధతు ఇచ్చిన జర్నలిస్టులకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గుండా శ్రీనివాస్ గుప్తా, బంటు కృష్ణ, భూపతి రాములు, వేణు మాధవ్, సైదిరెడ్డి, బూర వెంకటేశ్వర్లు, కొండ శ్రీనివాస్, మల్లికార్జున్, మణిబాబు, బచ్చు పురుషోత్తం, కృష్ణయ్య, మల్లేష్, అశోక్, శ్రీనివాస్, ఉయ్యాల నర్సయ్య, సతీష్, శ్రవణ్, జహీర్, చంద్రశేఖర్, సుమన్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ ప్రకటనకే పరిమితమైన నాలుగోవిడత రైతు రుణమాఫీ..

## రైతుబంధు పథకం ఇవ్వలేక విఫలమైన ప్రజాప్రభుత్వం

## బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు భూక్య నాగునాయక్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను ఆదుకునే విధంగా పరిపాలన చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు భూక్య నాగు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాలుగో విడుత రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేపర్ ప్రకటన చేసి కనీసం మూడు నెలలు గడుస్తున్నప్పటికి నేటి వరకు రైతుల ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమ కాలేదని బ్యాంకర్లు తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే చెప్పిన హామీలు అమలు చేయకపోవడమే కాక రైతులను ఇన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటికే ఎస్ఆర్ఎస్‌పి కాలువలో నీళ్లు సరిగా రాక రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం చేపట్టిన ఈ వారం బది విధానాన్ని రద్దుచేసి యాసంగి పంట చివరి వరకు చివరి ఆయకట్టు వరకు ఎస్ఆర్ఎస్‌పి నీళ్లు చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా రైతుబంధు పథకాన్ని గత ప్రభుత్వం అమలు చేసినప్పటికి నేటి ప్రభుత్వం అమలు చేయడంలో ఎందుకు విఫలం అవుతుందని ప్రశ్నించారు. రైతులని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



మోతె, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని గోల్ తండా గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంజూరు చేసిన ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధుల నుండి 4 లక్షలు మంజూరు చేసిన సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమం లో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని




చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని మండల తహసీల్దార్ సురేందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపిడివో, అగ్రికల్చరల్ వంటి ప్రభుత్వ కార్యాలయాల నందు చింతల పాలెం, మేళ్లచెర్వు ఉమ్మడి మండల సూర్య రిపోర్టర్ వీరంరెడ్డి సంజీవరెడ్డి తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపిడివో భూపాల్‌రెడ్డి, ఏవో శశాంక్‌లచే సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీసుకవెళ్లడంతో సూర్య దినపత్రిక ముందుంటుందన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, మండల కాంగ్రెస్ నాయకులు దేశినేని రామారావు, సిపిఐ మండల నాయకులు వీరబాబు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. మండల పరిధిలోని అన్నారం గ్రామ పంచాయితీలో ఎంజిఎన్‌ఆర్ ఈజిఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇచ్చిన 6 గ్యారెంటీలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని శ్రీనివాస్, నకిరేకంటి వెంకన్న (కెకె), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్త రేషన్ కార్డుల సర్వేను పకడ్బందిగా చేయాలి

## నల్లగొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రాంచంద్రన్

కనగల్,మేజర్‌న్యూస్ః కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు. శుక్రవారం మండలంలోని నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేసారు.రేషన్ కార్డులకు ఇచ్చిన సర్వే ధరఖాస్తులను ఆమే పరిశీలించారు.తహసీల్దారు కార్యలయంలో జిల్లా కలెక్టర్ రైతు భరోసా, ఇందిరమ్మఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇండ్లు, వివరాలను తహసీల్దారును అడిగి తెలసుకున్నారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమే తనీఖీ చేసారు.రికార్డులను పరిశీలించి గర్బిణి స్త్రీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.చిన్నారుల వివరాలను ఎప్పటికి కప్పుడు నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,తహసీల్దారు పద్మ,ఎంపీడివో జయరాం,కార్యదర్శి వీరబాబు,అంగన్‌వాడీలు పాల్గోన్నారు.

# అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు,ఇండ్లు ఇవ్వాలి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు,ఇండ్లు ఇవ్వాలని, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్ధార్ సైదులును కలసి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక చేయడంలో అధికార పార్టీ జోక్యం లేకుండా చూడాలని వినతిపత్రంలో కోరారు.కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు జూలూరు అశోక్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి,నాయకులు అంబటి నాగేశ్వరరావు,రమణ,శంకర్‌రెడ్డి,నాగయ్య,సైదిరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణి



తిరుమలగిరి మేజర్ న్యూస్;- తిరుమలగిరి మండల కేంద్రంలొ ఎంపిడివో కార్యలయంలో నాగారం మరియు తిరుమలగిరి మండలాలకు సంబందించిన కళ్యాణలక్ష్మి,షాదిముభారక్ చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం నాడు పంపిణి చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 71 మందికి 7,108,236 రూపాయల చెక్కులను పంపిణి చేశామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటె ప్రజల ప్రభుత్వం అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీలను ఒక్కోక్కటిగా అమలు చేస్తున్నదని ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా రైతుభరోసా పథకం అమలు అవుతుందని,నిరుపేదలకు రేషన్ కార్డులను కానుగా ఇవ్వబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు.అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు.ఈకార్యక్రమంలో పిఏసిఎసి చైర్మన్ పాలేపు చెంద్రశేఖర్,మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ,కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు ఎల్సొజు నరేష్,ఎంపిడివో లాజర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ రాంబాబు



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రైతుబరోసాలో భాగంగా సాగుయోగ్యం కాని భూముల సర్వేను అధికారులు సమగ్రంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చివ్వెంల గ్రామంలో మండల వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు చేస్తున్న సర్వే ఆకస్మికంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబరోసా పథకంలో పంటలు సాగు చేసిన అర్హులైన రైతులు నష్టపోకుండా చూడాలని వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి సమగ్ర నివేధికను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ సంతోష్ కుమార్, మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి

# రూ. 2లక్షల పార్టీ భీమా చెక్కు అందచేత



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని మగ్ధూంనగర్‌కు చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్త జడ నాగయ్యయాదవ్ గత సంవత్సరం మే నెలలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.శుక్రవారం బిఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి నాగయ్య యాదవ్ కుటుంబ సభ్యులను ఓదార్చి బిఆర్‌ఎస్ పార్టీ తరపున రూ.2లక్షల భీమా చెక్కును నాగయ్య భార్య రమాదేవి, కుమారుడికి అందచేశారు.ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి బిఆర్‌ఎస్ కార్యకర్తను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు అనుకోని ప్రమాదం జరిగినట్లయితే వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కెఎల్‌ఎన్‌రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్,నగేష్ రాథోడ్,భూక్యా చంద్రమౌళి,వీరమల్ల సుందరయ్య,పల్లె నాగిరెడ్డి, రెక్కల శంభిరెడ్డి,సాముల బ్రహ్మారెడ్డి, బోనాల లక్ష్మారెడ్డి, కృష్ణ,నాగేశ్వరరావు,నగేష్, మట్టయ్య, భిక్షం పాల్గొన్నారు.

# వాసవిక్లబ్ ఆరోగ్య శిబిరాల జిల్లా చైర్మన్‌గా రాచకొండ శ్రీనివాసరావు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వాసవిక్లబ్ ఆరోగ్య శిబిరాల జిల్లా చైర్మన్‌గా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఆయన గతంలో వాసవిక్లబ్ నేరే డుచర్ల అధ్యక్షుడిగా,జోన్ చైర్మన్‌గా,డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు.ప్రస్తుతం ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి వాసవిక్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఆరోగ్య శిబిరాల జిల్లా చైర్మన్‌గా నియమించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో వాసవిక్లబ్ జిల్లా ఆరోగ్య శిబిరాల చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన నియామకం పట్ల వాసవి,వనితాక్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా. 35,63,824.

# కాటమయ్య పండుగకు హాజరైన ఎమ్మెల్యే సామేల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బండ రామారావు గ్రామంలో గౌడ కులస్తుల కాట మయ్య పండుగకు ఎమ్మెల్యే మందుల సామెల్, ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను కలిగి ఉండాలని భగవంతుని కోరుకున్నారు. గౌడ కులస్తులు ఎమ్మెల్యే మందుల సామెల్‌ను, సర్వోత్తమ్ రెడ్డి, చెవిటి వెంకన్న యాదవులను సాలువాలతో సన్మానించినారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగ ర గోవర్ధన్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఏఎంసీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీసీ టీవీ కెమెరాలను ప్రారంభించిన సీఐ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాలను రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, మోత్కూర్ ఎస్ఐ డి.నాగరాజుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ విధిగా ప్రతి ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏదైనా ఊరుకి వెళ్ళేటప్పుడు మనకు రక్షణగా ఉంటుందని, దొంగతనం చేసే వ్యక్తులు కూడా సీసీ కెమెరాలు ఉంటే భయ పడే అవకాశం ఉంటుందన్నారు. అన్నిటికి రక్షణగా ఉంటుందని తెలిపారు. ఆలయ నిర్వాహకులు కాంబోజు మహేందర్, గడ్డం నర్సింహా ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నాగరాజు, కూరెళ్ళ రాజశేఖర్, వారాల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే ముఖ్యం ప్రజా సమస్యల పరిష్కారమే నిత్యం

## - మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పురపాలక సంఘం మొట్టమొదటి చైర్మన్‌గా వారి ఎన్నిక పట్ల ప్రజలకు కృతజ్ఞతలు చేశారు. అందరిలో ఒకడిగా ముందుకు సాగరని తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో అన్ని అభివృద్ధి పనులు, ప్రధాన అంశాలు పూర్తి చేసామని తెలిపారు. ఐదేళ్ల కాలంలో రెండు ఏళ్ల కాలంలో కరోనా ప్రబలినప్పటికీ చౌటుప్పల్ ప్రాంతంలో వరదలు ముప్పు ఎదురైనప్పటికీ ముందస్తు ఆలోచన ప్రణాళికతో ముందుకు సాగరని అని అన్నారు. స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 150 కోట్లు చౌటుప్పల్ పురపాలక సంఘానికి మంజూరైనట్లు అన్నారు. రోడ్డులు, డ్రైనులు, లింకు రోడ్లు, ప్రధాన రహదారులు, నీటి సమస్య, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. 100 కోట్ల రూపాయలతో రోడ్డులు డ్రైనులు నిర్మాణంతో చౌటుప్పల్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రతి వార్డులో వేచించి ప్రజలే ముఖ్యం ప్రజల అవసరాలే వారి నిత్యమని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రధాన రహదారులు, పట్టణానికి రవాణా సదుపాయం కల్పించడం దృశ్య వలిగొండ రోడ్డు నుంచి మార్కండేయ గుడి వరకు, తంగడపల్లి నుండి బంగారిగడ్డ వరకు, చిన్న కొండూరు హైస్కూల్ నుండి లక్కారం వరకు రహదారులు చేపట్టారని అన్నారు. చౌటుప్పల్ చెరువు కట్ట పురోగతులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు ఆగిపోయాయని అన్నారు. అమృత్ పథకం కింద మంచినీటి వ్యవస్థ, స్వచ్ఛత కోసం చౌటుప్పల్‌లో బంగారిగడ్డలో, తంగడపల్లిలో, తాళ్లసింగారంలో ట్యాంకులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో త్వరలోనే వలిగొండ రోడ్డు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను ఏర్పాటు చేశారని తెలిపారు. గాంధీ పార్క్‌లో గాంధీ పేరు చిరస్మరణీయంగా ఉండాలని 70 నుండి 80 సంవత్సరాలు ఉండేటట్లు సుమారు రెండు క్వింటాల్నర యోగముద్రలో ఉండే గాంధీ కంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనట్లు తెలిపారు. స్మశాన వాటికపై చౌటుప్పలోని రోల్ మోడల్‌గా స్మశాన వాటిక ఉండాలన్న సంకల్పంతో ఉన్నారని అన్నారు. చౌటుప్పల్‌నా భూతో నా భవిష్యత్ అనే విధంగా రూపు దిద్దుతున్నామని పేర్కొన్నారు. చౌటుప్పల్‌లో మెట్రో రైల్ ప్రయాణం ఉండే విధంగా కృషి జరుగుతుందని తెలిపారు. చౌటుప్పల్‌లో సుమారు 28 రాష్ట్రాల నుండి ఒక లక్ష ప్రజలు నివసిస్తున్నట్లు అన్నారు. ఏదేమైనప్పటికీ చౌటుప్పల్‌ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక దృశ్యమాలికతో పని చేస్తున్నారన్నారు. రాబోయే రోజులలో చౌటుప్పల్ నమూనా నగరంగా ఉంటుందని కొనియాడారు.

# ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి హాజరైన వాణి శ్రీకాంత్ రాజ్





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ మండల సభ్యులు బాసిపాక శ్రీకాంత్ స్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారులు తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ హాజరై మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్, జిల్లా నాయకులు తునికి బద్రి గౌడ్, నియోజకవర్గ నాయకులు బానోతు వెంకన్న, దుర్గరాజు, యూత్ సభ్యులు నవీన్, సుమన్, మహేందర్, మహేష్, ఫౌండేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

## - గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ



భువనగిరి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రామకృష్ణాపురం, పెంచికల్పహాడ్ టు వేములకొండ వరకు నేషనల్ హైవేపై అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు ఈరోజు వీరవెల్లి గ్రామంలోని ప్రజలతో ఈనెల 20జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని గ్రామ ప్రజలతో సంతకాల సేకరణ, అండర్పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర రామకృష్ణాపురం పెంచికల్పాడు - వేములకొండ వరకు నేషనల్ హైవేపై అండర్పాస్ నిర్మాణం లేకపోవడంతో అనేకమంది ప్రజలు ఇబ్బందికి గురవి ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రమాదాలను అరికట్టి, అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా ఈనెల 20న వందలాది మంది ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని, అదేవిధంగా నేషనల్ హైవే దాటి వివిధ గ్రామాలకు వెళ్లడానికి బోనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్పాస్ నిర్మాణం చేపట్టాలి, 2010 నుండి 2024 వరకు రోడ్డు దాటుతూ ప్రమాదం గురైన, మరణించిన ప్రతి కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రమాదంలో గాయపడిన వికలాంగులైన వారికి నష్టపరిహారం, నెలవారి పింఛన్ చెల్లించాలని ,ప్రతిరోజు హైవే నుండి నాలుగు మండలాలు 40 గ్రామాలకు పైగా భువనగిరి వివిధ ప్రాంతాలకు ఈ రోడ్డు ద్వారా ప్రయాణాలు చేస్తున్న ఆటో బైకు కారు ఇతర వాహనాలు ప్రయాణికుల రోడ్డు దాటడానికి వెంటనే నిర్మాణం చేపట్టి ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య అండర్ పాస్ నిర్మాణ కమిటీ కన్వీనర్ సిలివేరు ఎల్లయ్య కోకన్వీనర్ మందాడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, బోనగిరి రాములు, బిక్షపతి,పాండు, శేఖర్ రెడ్డి, పారిజాత, ఆకిటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కంచి లలిత, చంద్రమౌళి, పుష్ప, కొండే కృష్ణ, రేగు రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.